క్లుప్తంగా

మండల ఎస్టీ సెల్ అధ్యక్షునిగా బాలకృష్ణ



కారెంపూడి: వైఎస్సార్ సీపీ కారెంపూడి మండల ఎస్టీ సెల్ అధ్యక్షునిగా పాలకీర్తి బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) శనివారం ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. బాలకృష్ణ కారెంపూడి శివారు శ్రీలక్ష్మీచెన్నకేశవ కాలనీ (సుద్దగుంతలు) నివాసి. ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన బాలకృష్ణకు మండల స్థాయి పార్టీ పదవిని ప్రభుత్వ విప్ పీఆర్కే అప్పగించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పీఆర్కే విజయమే లక్ష్యంగా పని చేస్తానని బాలకృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



రెంటచింతల: స్థానిక యాదవరాజుల బజారులో వేంచేసిన శ్రీ సువర్చలా సహిత పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 9 వ వార్షికోత్సవ వేడుకలను శనివారం భక్తులు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం విజయకుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రాత:కాల సమయం నుంచి ప్రత్యేక పూజలు, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచామృత అభిషేకం, సహస్రనామార్చన జరిపించారు. మధ్యాహ్నం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు పలు రకాల పూజా కార్యక్రమాలను నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. 12 గంటలనుంచి భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జగనన్నకే మహిళల మద్దతు

ఎమ్మెల్యే పీఆర్కే సతీమణి పిన్నెల్లి రమాదేవి



మాచర్ల రూరల్: అక్క చెల్లెమ్మల ఆర్థికాభివృద్ధి, వారి రక్షణ కోసం దిశా యాప్, పొదుపు సంఘాల రుణమాఫీ, చేయూత, ఆసరా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలు అందించి మహిళల సాధికారత కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే మహిళలమంతా అండగా ఉందామని ఎమ్మెల్యే పీఆర్కే సతీమణి పిన్నెల్లి రమాదేవి కోరారు. శనివారం మండలంలోని అచ్చమ్మకుంట, లచ్చంబావి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చెప్పిన సమయానికి చెప్పినట్లుగా చేయూత, ఆసరా, సున్నా వడ్డీ రుణాలను అందించారని, పిల్లల చదువుల కోసం అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఈబీసీ నేస్తం వంటి పథకాలను అందించి ప్రతి ఇంటా ఆర్థికాభివృద్ధిని పెంపొందించిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీదేనన్నారు. చంద్రబాబు కూటమి, మాయమాటలతో మరోసారి బూటకపు మేనిఫెస్టోతో వస్తున్నారన్నారు. గతంలో ఇచ్చిన హామీల్లో పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని చెప్పి నేటికీ చేయలేదని, జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ రుణాలను మాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మండ్లి మల్లుస్వామి, మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ మాద్యా నాయక్, మండల ఉపాధ్యక్షురాలు పోతిరెడ్డి సుజాత, ఎంపీటీసీ రంగానాయక్, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, మహిళా నాయకులు గట్ల అరుణ, బిజ్జం నాగలక్ష్మి, అన్నెం అనంతరావమ్మ, పానెం కోటేశ్వరి, షేక్ రహిమియత్, ఆదిరాల నాగమణి, పల్లబోలు పద్మ, తదితరులున్నారు.

25 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక



గురజాల: తెలుగుదేశం, జనసేన పార్టీలు చేస్తున్న దురాగతాలను తట్టుకోలేక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చి వైఎస్సార్ సీపీలోకి చేరారు. శనివారం సాయంత్రం మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సీనియర్ నాయకుడు కొమ్మినేని బుజ్జిల ఆధ్వర్యంలో గురజాల నుంచి 25 యాదవ కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాచర్ల ఇవాంజెలికల్ బాబు, మంచి అంజి, వెంకట శివ, కంపసాటి అంజి తదితరులున్నారు.

జనహితమే జగనన్న మతం

- అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్న ఘనత సీఎం జగన్‌దే
- పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే



పార్టీ జెండాతో ప్రభుత్వ విప్ పీఆర్కే

దుర్గి: పేదల కలలను అర్థం చేసుకుని వారు అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా నిలిచారని పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ పీఆర్కే రాక సందర్భంగా నాయకులు, మహిళలు, గ్రామస్థులు ఆయనకు భారీ గజమాలతో స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ సీఎం జగన్ జనహితం కోరే వ్యక్తని, కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మేలు చేశారన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో టీడీపి నాయకులకూ లబ్ధి చేకూరిన మాట వాస్తవం కాదా అని పేర్కొన్నారు. గ్రామంలో రూ. 14కోట్లకు పైగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, పాఠశాలలు నాడు నేడు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి గ్రామ రూపురేఖలను మార్చి అభివృద్ధి అంటే ఇదని నిరూపించిన వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, మండల జెసిఎస్ కన్వీనర్ బొబ్బా సీతారామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొత్తా వరహాల రెడ్డి, బొబ్బా నాగిరెడ్డి, కసిరెడ్డి శాంతిరెడ్డి, తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, గొంది నాసరయ్య, అడపాల అంబారావు, యరబోతుల సత్యనారాయణ, కుప్పాళ్ళ శివకేశవరెడ్డి, రాయపరెడ్డి, నాగెండ్ల చెంచయ్య, చవ్వా బాలస్వామిరెడ్డి, కటకం గోపాల్, బొబ్బా వెంకటరెడ్డి, దేశం శ్రీనివాసరెడ్డి, గౌరెడ్డి వెంకటరెడ్డి, చౌకాల బ్రహ్మయ్య పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులున్నారు.

విభేదాలను పక్కన పెట్టి పార్టీ విజయం కోసం శ్రమించాలి

పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి



మాట్లాడుతున్న డిఏసీ చైర్మన్ సాయి మార్కొండారెడ్డి, పక్కన పార్టీ నాయకులు

కారెంపూడి: ఎమ్మెల్యే పీఆర్కే ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని, పార్టీలో అంతర్గతంగా ఉన్న విబేధాలను పక్కన పెట్టి అందరూ పార్టీ విజయం కోసం శ్రమించాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి పార్టీ కేడర్‌కు సూచించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హయాంలో నియోజకవర్గంలో సుమారు రూ.3,292 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని పేర్కొన్నారు. కారెంపూడి మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి నివాసంలో మండల ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. అభివృద్ధి ఎక్కడని ప్రతి పక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని పేర్కొంటూ మాచర్లలో జరిగిన అభివృద్ధిని ఆయన గణాంకాలతో వివరించారు. 1954లో నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి గతంలో ప్రతి ఐదేళ్ల కాలంలో గరిష్టంగా రూ.400 కోట్ల లోపు మాత్రమే అభివృద్ధి జరిగిన దాఖలాలున్నాయని, ఎమ్మెల్యే పీఆర్కే హయాంలో మాత్రం సుమారు రూ.1,796 కోట్లు సంక్షేమ పథకాలు, సుమారు రూ.1,495 కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. 20,798 మందికి ఇళ్ల పట్టాలిప్పించారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.5 కోట్లతో బాధితులను ఆదుకోవడం జరిగిందన్నారు. రూ.35 లక్షలు ఈద్గాలకు, రూ.2.5 కోట్లు చర్చిలకు ఇచ్చిన ఘనత పీఆర్కేకే దక్కిందన్నారు. 25 వాటర్ ట్యాంక్‌ల ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారన్నారు. వివిధ కులాలకు కల్యాణ మండపాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నారని, రైతుల సాగు, తాగు నీటి అవసరాలు తీర్చడం కోసం వందలాది బోర్లు వేయించేందుకు కృషి చేశారన్నారు. రెండు హైవేలు, రెండు ఇన్నర్ రింగ్ రోడ్లతో పాటు అనేక రోడ్లు వేయడం జరిగిందన్నారు. వరికెపూడిశల ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు సాధనకు కృషి చేసి ప్రాజెక్టు నిర్మాణ కలను సాకారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు గ్రామంలోనే సేవలందించేందుకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించడం ఇలా జరిగిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తుంటే అభివృద్ధి ఏదని ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు తీసివేస్తారని, అందుకే రిజర్వేషన్లు కల్పించిన వైఎస్సార్ కుమారుడు జగన్‌మోహన్‌రెడ్డికి ముస్లింలు అండగా ఉండాలని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అక్బర్ కోరారు. జెడ్పీటీసీ షేక్ షఫీ, బొమ్మిన అల్లయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, పలిశెట్టి కోటేశ్వరరావు, అలుగునూరి అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను సన్మార్గంలో నడిపించాలి



కేసానుపల్లి క్రీస్తు లూథరన్ చర్చిలో జరుగుతున్న వేసవి తరగతులు

దాచేపల్లి: చిన్నారులను సన్మార్గంలో నడిపించాలని పాస్టర్ గనుపల్లి శ్యాం ప్రసన్నకుమార్ అన్నారు. మండలంలోని కేసానుపల్లి లూథరన్ చర్చిలో సండే స్కూల్ చిన్నారులకు బైబిల్ పాఠాలపై వేసవి తరగతులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ చిన్నారులను చిన్నతనం నుంచే మంచిమార్గంలో నడిపిస్తే వారు పెద్దవారైన తరువాత ఆ మార్గం నుంచి తప్పిపోరన్నారు. చిన్నారుల ఆలోచనలకు తగినట్లుగా దేవుడి వైపు నడిపించాలని, దుర్వసనాలకు, మత్తుపదార్థాలకు చిన్నారులు అలవాటు పడకుండా చూడాలని ఆయన సూచించారు. చిన్న నాటి నుంచే మంచి అలవాట్లు ఉన్న వ్యక్తిగా సమాజంలో జీవించేలా నడిపించాలని, చిన్నారుల ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు చిన్నతనం నుంచే దేవుని యందు, మనుషుల యందు వర్ధిల్లాడని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఎఎల్‌సీ డేలిగేట్ వినుకొండ బాబు, చర్చి డేలిగేట్ శ్రీపతి కాశయ్య, సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు, ఎంపీటీసీ చెట్టిపాగే ఏసుదాసు పాల్గొన్నారు.

ఇంటింటికీ కృష్ణా జలాలు అందించాం

గురజాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణంలో ప్రధానంగా 75 ఏళ్ల నుంచి తాగునీటి సమస్యతో బాధపడుతున్న ప్రజలకు కృష్ణా జలాలు ఇంటింటికి అందించటం జరిగిందని గురజాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 20వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ కొత్త తులసీ సౌజన్య ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్ ప్రచారానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా మీ బిడ్డ కాసు మహేష్‌రెడ్డిని, నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఇప్పటికే ప్రధాన సమస్య అయిన బైపాస్ రోడ్డును పూర్తి చేయడంతో పాటు బైపాస్ రైల్వే ఫేజ్ 1 పూర్తి చేశామని తెలిపారు జానపాడు రైల్వే బ్రిడ్జి మంజూరు చేయించటం జరిగిందని, పట్టణంలోని ప్రధాన రహదారిలో రోడ్డు విస్తరణ పనులు చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీలు, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. పట్టణ శివారులో మెడికల్ కాలేజీ, వైద్యశాల ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రూ. 500 కోట్లతో 600 పడకల ఆసుపత్రి సిద్ధమవుతోందని, ఇప్పటికే 100 పడకల భవనం పూర్తయిందని, త్వరలో మిగిలిన పనులు కూడా పూర్తవుతాయని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పిడుగురాళ్ల పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, సీనియర్ నాయకులు భవనాశి యల్లారావు, డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలే మాణిక్యరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు బచ్చేమేస్త్రీ, పట్టణ యూత్ అధ్యక్షులు మందా సుధీర్‌బాబు, కోడూరి ప్రసాద్, ఆత్మకూరి శ్రీధర్, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త తులసి సౌజన్య, అన్నెం పద్మావతి, అజ్మీర శారద, నేలటూరి బాలస్వామి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన

జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి



తుమ్మకోటలో ఎన్నికల ప్రచారంలో జడ్పీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి

రెంటచింతల: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన చేస్తున్నారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, జేసీఎస్ జిల్లా కన్వీనర్ మోర్తల ఉమ అన్నారు. శనివారం మండలంలోని తుమ్మకోట గ్రామంలో మాచర్ల వైఎస్సార్ సీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి పి. అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలంటూ ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తల్లి రాములమ్మ, చెల్లెలు జె. నాగమణి, పార్టీ నేతలతో కలిసి ఆయన ప్రచారం చేపట్టి మాట్లాడారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తూ పేద ప్రజలకు అండగా ఉన్న సీఎం జగన్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మరో సారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్. బాలునాయక్, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి, మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు పోట్ల ముత్తయ్య, మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు షేక్ జానీభాష, షేక్ సుబాన్బీ, మాజీ ఎంపీపీ జంగాల కోటేశ్వరరావు, సొసైటీ ప్రెసిడెంట్ మేకల మల్లయ్య, పార్టీ నాయకులు జువ్వాజి సాంబిరెడ్డి, నల్లబోతుల మల్లయ్య, పోట్ల శ్రీను, మహ్మద్ షరీఫ్, కర్రా సత్యానందం, ఎస్కే మహ్మద్ జానీ, రూత్‌బాబు, కాచవరపు బాబు, షేక్ సైసా వలి, చంద్రయ్య, కారంపూడి సుభాని, ముక్కా శ్రీను, ఎస్కే జానీ, ఉపేంద్ర, ఏలూరి సత్యం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

గురజాల : విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ కోత నిర్వహించడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్ వలి తెలిపారు. గురజాల, దైద, పులిపాడు సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: కారెంపూడి మండలంలోని ఒప్పిచర్ల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్సార్‌సీపీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఒప్పిచర్ల గ్రామ పార్టీ నాయకుడు ఇరికెదిండ్ల లాజర్, మండల పార్టీ నాయకులు బొమ్మిన అల్లయ్య, కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, సూరె చెంచారావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 40 కుటుంబాలు చేరిక

కారెంపూడి : మండలంలోని చినగార్లపాడు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీని వీడి శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికి ప్రభుత్వ విప్, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బద్దూరి శ్రీనివాసరెడ్డి, చింతలచెర్వు వాసురెడ్డి, అన్నపరెడ్డి పుల్లారెడ్డి పాల్గొన్నారు.

20 మత్స్యకార కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక

వెల్దుర్తి : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న బృహత్తర అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మండలంలోని మర్సపెంట పంచాయితీ పరిధిలోని బంగారు పెంట గ్రామానికి చెందిన మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పల్లపాటి గురు బ్రహ్మం, మర్సపెంట సర్పంచ్ రవీంద్రా నాయక్, మేడబోయిన ఇన్నయ్యల ఆధ్వర్యంలో 20 మత్స్యకార కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో సోరాడ దేవుడు, అడవిరాజు, రాజయ్య, నూకరాజు, రాజయ్య, సోరెడ్డిపల్లి నూకరాజు, చేపల బంగారి, చేపల లింగయ్య, అంజి, మేరం నాయుడుతో పాటు మరో 10 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకిచేరారు. వైఎస్ జగన్ కు అందరం మద్దతుగా నిలిచి ఆయనను ముఖ్యమంత్రి చేసేంత వరకు సైనికుల్లా పనిచేయాలన్నారు.

గొట్టిపాళ్ళలో మరో ఐదు కుటుంబాలు చేరిక

గొట్టిపాళ్ళ గ్రామంలో ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ళ ఆదినారాయణ, బొజ్జా శ్రీను, సిద్దయ్య, శీలం రాజేష్ ఐదు కుటుంబాల వారు టీడీపిని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ అభివృద్ధి కోసం అందరం పనిచేసి మద్దతుగా నిలిచి ఎంపీ, ఎమ్మెల్యేలకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముస్లింల ఓటు అడిగే హక్కు వారికి లేదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేతలు



ప్రచారం చేస్తున్న పిడుగురాళ్ల ముస్లిం మత పెద్దలు

దాచేపల్లి: బిజేపీ ప్రకటించిన ముస్లిం రిజర్వేషన్ల రద్దుకు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన కూటమి మద్దతు తెలుపుతున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్ అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ మైనార్టీ నేతలు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దుకు తాము సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నట్లు టీడీపీ, జనసేన పార్టీలు ప్రకటించాయన్నారు. ముస్లిం రిజర్వేషన్ల పట్ల బిజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ విషం చిమ్ముతుంటే చంద్రబాబు, పవన్ వత్తాసు పలకటం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. బీజేపీ అడుగులకు మడుగులు ఒత్తే చంద్రబాబు, పవన్‌లకు ముస్లిం, మైనారిటీలు ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పార్టీ పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ మాట్లాడుతూ దేశంలోని ముస్లింలపై బిజేపీ యుద్ధం చేస్తోందని, రిజర్వేషన్లు రద్దు చేసి ముస్లిం, మైనారిటీలకు అన్యాయం చేయాలని బిజెపి కుట్రలు చేస్తోందన్నారు. బీజేపీ మద్దతుతో ఎన్నికలకు వస్తున్న చంద్రబాబు, పవన్‌లకు ముస్లిం, మైనారిటీలను ఓటు అడిగే హక్కు లేదని, రాష్ట్రంలోని ముస్లింలంతా జరుగుతున్న కుట్రలు గమనించి మాయకూటమిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌భాషా, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సైదా, పట్టణశాఖ అధ్యక్షుడు షేక్ సైదా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు షేక్ వలి, నాయకులు షేక్ డాడీ, జానీఈ, వలి, సయ్యద్ మౌలాలీ, నాగుల్‌మీరా, ఆదాం షఫీ, కుంకలగుంట మస్తాన్‌వలి, మసీద్ రఫీ పాల్గొన్నారు.

ముస్లిం సోదరులారా మేలుకోండి



పిడుగురాళ్ల: ముస్లిం సోదరులారా మేలుకుని వాస్తవాలు తెలుసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం, మైనారిటీ యువ నాయకుడు సయ్యద్ ఆరీఫ్ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ ముస్లింలంతా ఐకమత్యంగా ఉండి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలుపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ముస్లిం సోదరుడిపై ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ పార్టీకి ఒక సర్పంచ్, ఒక ఎంపీటీసీ లేరని, అలాంటి బీజేపీకి చంద్రబాబు 6 ఎంపీ సీట్లు, పదికి పైగా ఎమ్మెల్యే సీట్లు ఇస్తున్నారన్నారు. అన్నదమ్ములా కలిసి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెట్టి పైశాచిక ఆనందంతో ఉన్న బీజేపీని ముస్లిం సోదరులంతా వ్యతిరేకించాలని కోరారు. ఏపీలో పునాదులు లేని బీజేపీకి చంద్రబాబు టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీకి పునాదులు నిర్మిస్తున్నారని విమర్శించారు. ఒక్కసారి బీజేపీ పరిపాలిస్తున్న పక్క రాష్ట్రాలను చూస్తే ముస్లిం మహిళలను ఎంత ఇబ్బంది పెట్టారో తెలిసిందేనన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబుకి ప్రతి ముస్లిం ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో ముస్లిం, మైనారిటీలకు వెన్నుదన్నుగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని తెలిపారు. ఇప్పటికే ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ పూర్తిగా రద్దు చేస్తామని అమిషా అన్నారని, అందుకే ముస్లింలు తన ఓటుతో బీజేపీ, టీడీపీ, జనసేనలకు బుద్ధి చెప్పాలన్నారు.

ప్రతి ముస్లిం వైఎస్సార్‌సీపీకే ఓటు వేయండి

పిడుగురాళ్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారి అభివృద్ధికి పాటుపడ్డారని, ఆ మహా నేత అడుగు జాడల్లో ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింల రిజర్వేషన్, అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని పలువురు ముస్లిం సోదరులు పేర్కొన్నారు. పట్టణంలో ముస్లిం సోదరులు నివసించే ప్రాంతంలో మత పెద్దలు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమితో రాష్ట్ర ప్రజలను మోసం చేయటానికి వస్తున్నారని, మరీ ముఖ్యంగా ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు తీసివేయడానికే వీరు ఉమ్మడి కూటమి ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. ఇటువంటి వారికి ముస్లింల ఐక్యత చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి ముస్లిం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని, అందుకు ప్రతి ముస్లిం ఐక్యతగా నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు గోరా మేస్త్రీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు బచ్చే మేస్త్రీ, కరిముల్లా మేస్త్రీ, జాని, షేక్ మస్తాన్‌వలి, ఆప్టికల్ జానీబాషా, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డిఎఫ్ఓ ఎన్ రామచంద్రరావు



సీడ్ బాల్స్ బ్యానర్ ఆవిష్కరిస్తున్న డిఎఫ్ఓ రామచంద్రరావు, పక్కన పర్యావరణ వేత్త జాజి

కారెంపూడి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డిఎఫ్ఓ ఎన్ రామచంద్రరావు అన్నారు. కోటి విత్తన బంతులు చల్లాలని లక్ష్యంగా పెట్టుకుని కారెంపూడికి చెందిన పర్యావరణ వేత్త, సాక్షి ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీత కొమెర అంకారావు (జాజి) శనివారం కారెంపూడి సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సన్నాహక కార్యక్రమంలో డిఎఫ్ఓ ఎన్ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లక్ష్యానికి చిహ్నంగా ఏర్పాటు చేసిన బ్యానర్‌ను డిఎఫ్ఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు జాజి చూపిన మార్గంలో చేస్తున్న కృషిలో అందరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రత్యక్షంగా పరోక్షంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ కూడా అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతింటోందని, అందువల్ల అడవులను వృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను డిఎఫ్ఓ వివరించారు. జాజి మాట్లాడుతూ గత ఏడాది లాగానే ఈ ఏడాది జూన్ మొదటి వారం నుంచి కోటి విత్తన బంతులు చల్లాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, సెప్టెంబర్ వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. విత్తనాలు సేకరించిన వారు, సీడ్ బాల్స్ తయారు చేసిన వారు వాటిని తనకు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ హోదాల అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

పటిష్టంగా వాహనాల తనిఖీ చేయాలి

నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి జార్జి జోసెఫ్



దాచేపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, నగదు అక్రమంగా తరలించకుండా తనిఖీలు పటిష్టంగా చేయాలని నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారి జార్జి జోసెఫ్ అన్నారు. మండలంలోని పొందుగల, తంగెడ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను శనివారం ఆయన తనిఖీ చేశారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మద్యం, నగదు అక్రమ రవాణా నిరోధానికి చర్యలు చేపట్టాలని, చెక్‌పోస్ట్ మీదుగా రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే పంపించాలని చెప్పారు. విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో డిఎఫ్‌వో కె. మురళీ, అధికారులు శ్రీనివాసరావు, నర్సయ్య, సయ్యద్ జానీభాషా, శ్రీనివాసరావు తదితరులున్నారు.